

5

**దక్షిణ అయోధ్యకు "నూతన" శోభ**

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 184 శనివారం11 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు చెక్

రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల

సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



హైదరాబాద్ **అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు

మిగతా 2లో.

## వెనిజులా పోరాటయోధురాలు మచాడో కు నోబెల్ శాంతి పురస్కారం

నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం

తమ పోరాటానికి దన్నుగా నిలబడ్డందుకు కృతజ్ఞతలు

నోబెల్ పురస్కారం పొందిన వెనిజులా నాయిక మరియా కొరీనా మచాడో



2లో.



## హైడ్రా చర్యలతో రియల్ పరుగులు

### హైడ్రా తో ఆక్రమణదారుల్లో దడ

మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటీ సిఎం

హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

హైదరాబాద్,**అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు.

మిగతా 2లో.



## మావోయిస్టుల్లో విభేదాలు నిజమే

డిజిపి ఎదుట లొంగిపోయి న మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు వికాస్



## ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్

ఫిన్‌టెక్ స్టార్టప్ ల నిధుల సేకరణలో భారత్‌కు మూడో స్థానం

ఈ ఏడాది తొలి 9 నెలల్లో 1.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

తొలి దశ స్టార్టప్‌లకు పెరిగిన నిధులు..

ఫిన్‌టెక్ పెట్టుబడులకు కేంద్రంగా నిలిచిన బెంగళూరు





2లో.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే

జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం

పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్





విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం

గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం

అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు

పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం

ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ



## పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్...!

విశాఖ ఇక మినీ ముంబై...

ఏపీ కేబినెట్ లో కీలక నిర్ణయాలు

రూ. 1.17 లక్షల కోట్ల భారీ పెట్టుబడులకు ఆమోదం!

విజయవాడ,**అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1.17 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.

మిగతా 2లో.

## ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టాం

భారత గడ్డపై నుంచి పాకిస్థాన్ కు ఆఫ్ఘనిస్థాన్ వార్నింగ్... ఇండియాపై ప్రశంసలు

తమ బాటలోనే నడవాలంటూ పాకిస్థాన్‌కు ఆఫ్ఘన్ మంత్రి హితవు

తమ ధైర్యాన్ని పరీక్షించవద్దంటూ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక

భారత పర్యటనకు వచ్చిన ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ, పొరుగు దేశం పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టామని స్పష్టం చేసిన ఆయన, శాంతి స్థాపన కోసం పాకిస్థాన్ కూడా తమ మార్గాన్ని అనుసరించాలని హితవు పలికారు. అంతేకాకుండా, కాబూల్‌పై జరిగిన వైమానిక దాడుల వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమైన అనంతరం ముత్తఖీ విలేకరులతో మాట్లాడారు. "గత నాలుగేళ్లలో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలను ఆఫ్ఘన్ గడ్డపై

మిగతా 2లో.



# 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఒక డ్రామా....

## -దశబ్దాలు అధికారంలో ఉండి ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పాటు పడిందా..?

### బిఆర్ఎస్ నాయకులు యరసంగి పాపయ్య



**బయ్యారం/అక్టోబర్10 ( జర్నలిస్ట్ వార్త):** మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి, గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారే తప్ప,బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ది ప్రదర్శించలేదని బిఆర్ఎస్ మండల నాయకులు యరసంగి పాపయ్య ఆరోపించారు.శుక్రవారం అయన మాట్లాడుతు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చట్ట బద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్ రెడ్డి,తెలివిగా దాన్ని పక్కదోవ పట్టించారన్నారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారని,రేవంత్ రెడ్డి ఇప్పటికైనా డ్రామాలు ఆపి,మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ది ఉంటే బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు విషయంలో ఢిల్లీలో కొట్లాడి, పార్లమెంట్ లో చట్టం చేయించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించాలని అన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి



**పర్వతగిరి/అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరిఅన్నారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు వల్లందాసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈనెల 12 న హైదరాబాద్ ట్యాంక్ బండ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే రాష్ట్ర స్థాయి నిరసన కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లాయర్ రాకేష్ కిషోర్, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బిఆర్ గయాబ్ పై బూటు విసిరి వేయడాన్ని హేయమైన పిరికిపంద చర్య, అమానవీయమ%శీ%గా భావిస్తూ రాష్ట్రస్థాయి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా(వరంగల్, హనుమకొండ ,జనగాం, భూపాలపల్లి,ములుగు, మహబూబాబాద్) పరిధిలోని రాష్ట్ర శాఖ బాధ్యులు, ఆయా జిల్లా శాఖల అధ్యక్ష కార్యదర్శులు, మాజీ రాష్ట్ర, జిల్లా శాఖ ప్రతినిధులు, యువజన సంఘ సీనియర్ నాయకులు, ప్రముఖ అంబేద్కర్ వాదులు, సామాజిక కార్యకర్తలు వందలాదిగా తరలిరావాలని, అట్టి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అన్యాయాలపై ఉక్కు పాదం మోపాలన్నారు.భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుటకు ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బందులా అరుణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం,మండల ప్రధాన కార్యదర్శి బోట్ల కనకరాజు, గోలి బాబు, వేల్పుల కుమార్ స్వామి,మజ్జిగ అనిల్ రావు, కడగండ్ల యాకయ్య, గోగుల లావణ్య, రవి, స్వప్న, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక వేలం పాట..

## -తాహశీల్దార్ నాగరాజు.




**బయ్యారం/అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** మండల ప్రజలకు,భవన నిర్మాణ యజమానులకు బయ్యారం మండలంలో పోలీస్ స్టేషన్ నందు పట్టివేతకు గురి అయిన ఒక ట్రాక్కు ఇసుక బయ్యారం పోలీస్ స్టేషన్ నందు ఉన్నందున వేలం ద్వారా విక్రయం చేయబడునని మండల తహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 13న ఉదయం 11:00 గంటలకు వేలం పాట నిర్వాహించబడును. కావున ఆసక్తి ఉన్నవారు ఇట్టి వేలంలో పాల్గొన వచ్చునని శుక్రవారం తెలిపారు.వేలం -నిబంధనలు.

ఇసుక వేలం పాట పాడిన వారు వెంటనే వేలం పాట మొత్తం సొమ్మును చలనా రూపంలో చెల్లించవలేనని,ఇసుక మండల పరిధి దాటి పోరాదని,సరియైన ధర రాకపోతే ప్రభుత్వం వారికి వేలం రద్దు చేసే అధికారం కలదు.అన్ని విషయములో తుది నిర్ణయం తహశీల్దార్ కు ఉండునని తెలుపనైనది.ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనవచ్చాన్నారు.

# ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయండి..

## - వీణవంకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్..

- ప్రజలకు మరింత సేవలతో పాటు,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన.
- నియోజకవర్గ వ్యాప్తంగా ఓటుచోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రణవ్.
- గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు.




**హుజురాబాద్/అక్టోబర్10(జర్నలిస్ట్ వార్త):ం** ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని,దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని,ఆ పోరాటానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున వీణవంక మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ వీణవంకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం ఉపయోగించుకోవాలని సూచించారు.దేశంలో బీజేపీ పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పారని,దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు.ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డీసీసీ కార్యాలయానికి పంపారు.అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు.ప్రజల్లో ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు పాల్గొన్నారు.

**బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్..ప్రణవ్**

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చామని,బీసీలకు 42 శాతం ఇచ్చే వరకు కృషిచేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం కోట్లాడుతుంటే బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యక్తం ఆగ్రహం చేశారు.ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తామని పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..**

వీణవంక మండల పరిధిలోని మల్లన్నపల్లి,ఘన్ముక్ల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అని,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు..



**హుజరాబాద్/అక్టోబర్10 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో గల పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. మల్బరీ ఆకుల ఉత్పత్తి, పెంపకం పద్ధతులు, తదితర అంశాలను విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణు మాధవ్ మాట్లాడుతూ పట్టు పురుగుల పెంపకం కేంద్రాలు సాధారణంగా పరిశుభ్రత, రోగ నిరోధక చర్యలు, పరిశోధనపై దృష్టి పెడతాయన్నారు. ఇవి విద్యార్థులకు ఆధునిక పద్ధతులను నేర్పిస్తుందన్నారు. పెంపకంలో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పట్టు పురుగుల నుండి పట్టు ఎలా ఉత్పత్తి అవుతుందో, అలాగే పట్టు పురుగుల పెంపకం, వాటి జీవిత చక్రం వాటి దశల గురించి విద్యార్థులకు వివరించారు. ఇలాంటి ఫీల్డ్ విజిట్ ల వలన విద్యారులకు శాస్త్రీయ జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్దులు, పాల్గొన్నారు.

# దక్షిణ అయోధ్యకు "నూతన"శోభ

## -భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి -ఆలయ విస్తరణ,ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

## -దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష



**హైదరాబాద్/అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాటల్లో ఇలా....

**మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం...**

"ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

**ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన....**

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం....**

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

**అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....**

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు.భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...**

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు.

ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.

**ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం**

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. "సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు.ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

# నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉంటాయి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ .



**భూపాలపల్లి/అక్టోబర్10 (జర్నలిస్ట్ వార్త):**నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని (ఏటీసీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ల్యాబ్‌లను, పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసినందున వాటిని సమర్థంగా ఉపయోగించి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు.

క్రమం తప్పక కళాశాలకు హాజరు కావాలని, ఎంపిక చేసుకున్న కోర్సుల్లో చక్కటి నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ జూమ్లా నాయక్ కలెక్టర్‌కు ఏటీసీలో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల వ్యవధిలో 6 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 244 మంది విద్యార్థులు నమోదు చేసుకునే అవకాశం ఉండగా ఇప్పటివరకు 172 మంది విద్యార్థులు నమోదు అయ్యారని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూమ్లా నాయక్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతలో మానసిక స్థైర్య కల్పన మన భాద్యత

## ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్



**నర్సంపేట/అక్టోబర్10 (జర్నలిస్ట్ వార్త):** యువతలో మానసిక స్థైర్య కల్పన మన భాద్యత అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. శుక్రవారంప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట లో ఉన్నత విద్యా కమిషనర్ ఆదేశానుసారం"యు అండ్ మీ" కౌన్సిలింగ్ సెంటర్ యొక్క సౌజన్యంతో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో మారుతున్న అలవాట్లకు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని, భౌతిక ఆరోగ్యము కంటే కూడా మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే చాలా కష్టమైనా పని అని అందుకే భారతదేశం మానసిక ఆరోగ్యంలో ప్రపంచంలో 61వ స్థానంలో ఉందని, విద్యార్థులు మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపే వ్యసనాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇందులో భాగంగా. విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ శ్రీమతి రజిత ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు "విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై సామాజిక మాధ్యమాల ప్రభావం" అనే అంశం పై కళాశాలలో నిర్వహించారు.మహిళా సాధికారిక విభాగం అధ్యక్షురాలు ఎస్ రజిత మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడానికి వ్యాసరచన పోటీలను నిర్వహించామని దీనికిగాను రాష్ట్రంలో ఉన్న అన్ని డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి మొదటి బహుమతిగా 5000తోపాటు గిఫ్ట్ ఓచర్ 2వ బహుమతి గాను 2000 రూపాయలు మూడవ బహుమతిగా 1000 రూపాయలు 10 కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని యు అండ్ మీ కౌన్సిలింగ్ సెంటర్ వారు వీటిని అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం సభ్యులు డాక్టర్ సంధ్య, మాధవితో పాటు అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్ కమలాకర్, ఎన్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు డాక్టర్ ఎం రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.


# బీసీ రిజర్వేషన్ నిలబెట్టుకోవాలి ప్రభుత్వం,,

## -టిడిపి జిల్లా నాయకులు వాసిరెడ్డి రామనాథం




**తల్లాడ/అక్టోబర్10(జర్నలిస్ట్ వార్త):** బీసీ రిజర్వేషన్ నిలబెట్టుకోవాలి టిడిపి జిల్లా నాయకులు వాసిరెడ్డి రామనాథం అన్నారు. శుక్రవారం తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు మాట్లాడుతూఈ ప్రభుత్వాన్నికి నిజంగా బి సి ల మీద ప్రేమ ఉంటే వారికి 42/రిజర్వేషన్ కల్పించిన తరువాతనే. ఎన్నికలకు వెళ్తాము అని చెప్పుకోవడం కాదు నిజంగా మాట నిలబెట్టుకోవాలి. బి సి లకు ఇచ్చినమాట నిలుపుకోవాలి. నిజంగా మాట నిలబడే నాయకులే అయితే 42. శాతం చట్టబద్ధత.కల్పించంతరువాతనే. ఎన్నికలకు వెళ్ళాలి లేకుంటే బి సి లకు క్షమాపణ చెప్పాలి. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి ని చేసి రిజర్వేషన్ సాధించి ఎన్నికలకు వెళ్తాము అని చెప్పుకోవడం కాదు నిజంగా మాట మీద నిలబడే నాయకులే అయితే దీనిని అమలు చేసి చూపెట్టాలి తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు

# తెలంగాణ టీడీపీ నేత కు టోకరా...




**సత్తుపల్లి/అక్టోబర్10(జర్నలిస్ట్ వార్త):** ఆదునిక టెక్నాలజీ ఏ ఐ ద్వారా ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు, మాజీ మంత్రి వీడియో కాల్ చేసినట్లుగా తెలంగాణ టీడీపీ నేతలను గుర్తు తెలియని వ్యక్తి మోసాగించాడు. ఈ నెల 7 తారీఖున ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన కొందరి నేతలకు ఓ వ్యక్తి ఫోన్ చేసాడు. దేవినేని ఉమా పేరు తో ఆ వ్యక్తి ఫోన్ చేసి తెలంగాణా స్థానిక సంస్థల లో బి ఫామ్ ఇప్పిస్తాను అన్నాడు. అదేవిధంగా మీతో సిఎం చంద్రబాబు మాట్లాడుతారనీ చెప్పాడు. కాసేపటికి వీడియో కాల్ లో చంద్రబాబు ను పోలిన వ్యక్తి మాట్లాడారు. ఈ క్రమంలో రూ.10 వేలు ఇవ్వాలని అడగడం తో వీరికి అనుమానం కలిగింది. తర్వాత వివరాలు తెలుసుకొని ఎవరు కూడా ఇలాంటి సైబర్ మోసాల లో పడవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# నూతనంగా నిర్మిస్తున్న సబ్ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన ప్రణవ్

## - వైద్య సేవల విషయంలో ముందుంటాం.
## - త్వరలో అందుబాటులోకి హెల్త్ సెంటర్..



**హుజురాబాద్/అక్టోబర్10 (జర్నలిస్ట్ వార్త):**పేదలకు అందించే వైద్య విషయంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,చెల్పూర్ పి.హెచ్.సీ పరిధిలోని సింగాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను శుక్రవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరిశీలించారు.పనుల పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.వైద్యరంగ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని,మరిన్ని నిధులు కేటాయించి హుజూరాబాద్ లోని హాస్పిటల్స్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి .

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**100 శాతం వైద్య సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ ద్వారా నమోదు**

**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి**

**నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు**

**ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి**

**వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

-




ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు.

ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు.

ప్రతి పి.హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. పారిశుద్ధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు.

టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు.



# బ్యాంకు కోసం స్థల పరిశీలన చేసిన రీజినల్ మేనేజర్ ఆశలత

**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్10 (జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని తాటికొండ గ్రామంలో తెలంగాణ గ్రామీ ణ వికాస బ్యాంకు రీజనల్ మేనేజర్ ఆశలత బ్యాంకు కట్టబోయే స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, గ్రామ నాయకులు ఉమ్మగోని రాజు, పండుగ రాజయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి, మార్క రాజ య్య, గాజుల రమేష్, పండుగ కనుకయ్య ఎడమ గట్ట య్య, ఎడమ రమేష్, మూషిణి స్వామి, ఉమ్మగోని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీఎమ్మెల్యే ఆరూరి రమేష్



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్ 10 ( జర్నలిస్ట్ వార్త) :**
డివిజన్ కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చిన్న పొన్న శ్రీనువాస్ తండ్రి పొన్న వెంకటయ్య(72) అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శుక్రవారం స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రానికి చేరుకొని పొన్న వెంకటయ్య చిత్రపటానికి నివాళుల ర్పించారు.మృతుడికుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సింగపురం జగన్, గద్దం రాజు, గాదపాక చిరంజీవి, పొన్న రవి,పొన్న ఉపేందర్, పొన్న సత్యనారాయణ,పొన్నభిక్షపతి, పొన్న మధు, కుమార్, పొన్న రాజశేఖర్, పొన్న శేఖర్, పొన్న దుబా య్ శీను, పొన్న రాజు,పొన్న ఆంజనేయులు, పొన్న టెంట్ హౌస్ రమేష్, పొన్న ప్రశాంత్, పొన్న ఎల్లేష్ , రడపాక ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి



**రాయపర్తి/అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):**
ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని,పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ డేబోరా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డేబోరా మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు చిన్నారులు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని తీసుకొని పోషకాహార లోపాన్ని నివారించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మాధవి లత, విజయలక్ష్మి, చంద్రకళ,లలిత, బ్లాక్ కోఆర్డినేటర్ అనిత, అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, విజయ రాణి, చంద్రకళ, శశిరేఖ,కవిత, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ పనులను పరిశీలించిన ఫౌండేషన్ ప్రతినిదులు



**రాయపర్తి,అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని జయరాం తండా(ఎస్)గ్రామంలో గ్రామస్థుల కోరిక మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నిర్మిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను శుక్రవారం ఫౌండేషన్ ప్రతినిదులు లెతాకుల మధుకర్ రెడ్డి,ఐత జంపి లు పరిశీలించారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**తల్లాడ/అక్టోబర్10(జర్నలిస్ట్ వార్త):** 11-10-2025, శనివారం తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును . సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు మరియు పరిశ్రమలకు అంతరాయం కలుగును.ఏఈ రాయల ప్రసాద్అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ తెలియజేయటం జరిగింది

# బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడాలి



**స్టేషన్ ఘన్పూర్అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):**
బిసి సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి తమ హక్కులను సాధించుకోవాలని, 42 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు సమిష్టిగా పోరాడుదమని బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూ ర్తి అన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ బీసీ రిజర్వేషన్లపై అమలు విషయంలో హైకోర్టు నిరాశ తీర్పు కల్పించిందని అన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థలఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిం చడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసో పేతమైన నిర్ణయమని అన్నారు. అన్ని రాజకీయ పార్టీ లు బీసీల కోసం మద్దతుగా ఉండాలన్నారు. బీసీలు రాబోయే కాలంలో తగిన బుద్ధి చెప్తారు అన్నారు. బీసీలకు అండగా ఉండవలసిన బిజెపి, బిఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు బీసీలంతా పార్టీలకతీతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చా రు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీలను నవ్వులపాలు చేసిందని అన్నారు. సమస్య పోరాడేందుకు బీసీనేతలంతా ఐక మత్యంతో ఉండాలని ఐక్యమత్యమే బీసీల బలగం అని ఆయన అన్నారు.

## సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన
# సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి /అక్టోబర్10 (జర్నలిస్ట్ వార్త):**సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం %-% 2005" వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్డిసి రమేష్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# బీసీ హక్కుల కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**- కాంగ్రెస్ పై బీఆర్ఎస్ నేతల సిగ్గులేని విమర్శలు.**

**-మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఫైర్.**

**-బీసీలపై ప్రేమ ఉంటే కేసు విచారణలో ఉండగా బీజేపీ,బిఆర్ఎస్ లు ఎందుకు స్పందించ లేదు.**

**-బీసీల హక్కులపై బీఆర్ఎస్ నోరు విప్పడం హాస్యాస్పదం.**

**- బి ఆర్ ఎస్ బురద రాజకీయాలు మానకుంటే...తగిన గుణపాఠం తప్పదు.**



**రాయపర్తి/అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలో వెనుకబడిన వర్గాలకు తగిన న్యాయం చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చట్టపరమైన అన్ని ప్రక్రియలు పూర్తి చేసిందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్‌లు కలసి కుట్రలు పన్ని అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలులో భాగంగా ప్రభుత్వం కుల గణన చేపట్టడమే కాకుండా, ఏక సభ్య కమిషన్‌ను కూడా నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ వద్దకు పంపితే దానిని రాష్ట్రపతి వద్దకు పంపి నెలలు గడిచిపోయినా నేటివరకు తేల్చకుండా నాన్చుతున్నారు. ఈ వ్యవహారంలో బీ.ఆర్.ఎస్ ఒక్కసారైనా నిరసన తెలిపింధా అని ప్రశ్నించారు. బీసీల పట్ల మీ చిత్తశుద్ధి ఇంతేనా..? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తుంటే, బీ.ఆర్.ఎస్, బీజేపీలు తట్టుకోలేక రాక్షసానందం పొందుతున్నాయని అన్నారు. తాత్కాలికంగా కోర్టు ఇచ్చిన బ్రేక్‌ను చూసి సంతోషపడుతున్నారు. కానీ బీసీలకు నిజమైన న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. బురద రాజకీయాలు మానకుంటే ప్రజలే గత అసెంబ్లీ , పార్లమెంటు ఎన్నికలలో తీర్పునే పునరావృతం చేస్తారని బీ.ఆర్.ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారూ .. అని రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు తెలంగాణ రాజకీయాల్లో కనుమరుగవడం ఖాయం అని ఆయన హెచ్చరించారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శి పాల నాగ సురేంద్రరెడ్డికి ఘన స్వాగతం.







**వేంసూరు/అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా బీజేపీ రాజకీయ వాతావరణంలో కొత్త ఊపు నింపుతూ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన పాల నాగ సురేంద్రరెడ్డి తొలిసారి తన స్వస్థలమైన వేంసూరు మండలంలో పర్యటించారు. పార్టీ పట్ల విశ్వాసం, సేవాభావం కలగలిపిన నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఆయనను స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి బీజేపీకి తమ జీవితాన్ని అంకితం చేసిన సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణరెడ్డి, చల్లా అప్పిరెడ్డి, దొడ్డపనేని కృష్ణయ్యలను సాదరంగా సన్మానించారు. శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి, వారి ఆశీర్వాదం స్వీకరించడం ద్వారా పార్టీ పట్ల తన గౌరవం, పెద్దల పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేశారు. నాయకులు తమ అనుభవాలను పంచుకుంటూ, యువ నాయకులు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. "పార్టీకి జీవం ఇచ్చేది కష్టపడే కార్యకర్తలే. యువతలో పార్టీ ఆలోచనలను నాటాలి" అని పెద్దలు పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి సురేంద్రరెడ్డి మాట్లాడుతూ "పార్టీ మార్గదర్శకత్వంలో, పెద్దల ఆశీస్సులతో ఖమ్మం జిల్లాలో బీజేపీని బలోపేతం చేయడమే నా ధ్యేయం. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి యామరపు అప్పారావు, మండల కార్యదర్శి బండి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి,తుమ్మూరు చంద్రమోహన్ రెడ్డి, బింగి వెంకటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా లో 60 మందికి ఉద్యోగావకాశాలు...

**గ్రామీణ యువతకు ఉజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు**

**వర్ధన్నపేట కార్యాలయంలో నిత్యం ఉపాధి శిక్షణ నేర్పించబడును.**



**వర్ధన్నపేట/అక్టోబర్ 10(జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ యువతి, యువకులకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రముఖ సంస్థ కె.ఎస్.డబ్ల్యూ.ఎ యువపరివర్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్ మేళా లో 200 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా స్కిల్ ఉన్న 60 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు లభించాయి.

### ఉపాధికి వేదిక: యువపరివర్తన్

విద్య పూర్తి చేసుకున్నప్పటికీ, ఉద్యోగాలు దొరకక ఇబ్బంది పడుతున్న గ్రామీణ ప్రాంత యువతకు వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో యువపరివర్తన్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఏరియా మేనేజర్ నరేష్ కెంచ అన్నారు. ప్లేస్ మెంట్ కో ఆర్డినేటర్ బెల్లంకొండ వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువతకు సరైన వేదిక కల్పించి, వారిని కార్పొరేట్ ప్రపంచానికి పరిచయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో యువపరివర్తన్ కార్యాలయంలో నిత్యం కంప్యూటర్,కుట్టు మిషన్ శిక్షణ, నర్సింగ్ అసిస్టెంట్ శిక్షణాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కల్పిస్తామని యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.?యువపరివర్తన్ వంటి సంస్థలు చేపడుతున్న ఈ కార్యక్రమాలు, గ్రామీణ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, యువత ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతాయని వర్ధన్నపేట ఎస్.ఐ ఎన్. సాయిబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు..



## ప్రతిష్ఠాపన చేయనున్న దేవత మూర్తుల విగ్రహాలను
# ఆలయం వద్దకు చేర్చిన ఆలయ కమిటీ





**గణపురం/అక్టోబర్10 (జర్నలిస్ట్ వార్త):**దగణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా రామాలయంలో కార్తీక మాసంలో నిర్వహించనున్న గణపతి శివలింగ నవగ్రహ అష్ట బలిపీఠ ప్రతిష్టాపన మహోత్సవం లో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన చేయనున్న దేవత మూర్తుల విగ్రహాలను ఆలయంలోకి చేర్చడం జరిగింది అదేవిధంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించను న్న ప్రతిష్టాపన మహోత్సవానికి సంబంధించిన దేవతా మూర్తుల విగ్రహాలను ఆలయ వద్దకు చేర్చడం జరిగింది ఆలయంలో ప్రతిష్టాపన చేయనున్న శివలింగాన్ని ఎంతో ప్రసిద్ధిగాంచిన కాశి క్షేత్రం నందు నర్మద నదిలోతయారైన శివలింగాన్ని ఆలయం వద్దకు చేర్చడం జరిగింది అదేవిధంగా ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో వైభవోపేతంగా నిర్వహించబోనున్నట్లు తెలిపారు ప్రతిష్టాపనలో భాగంగా గ్రామంలోని ప్రజలందరూ కూడా వారి ఆడబిడ్డలను పిలుచుకొని వారికి చేరాసారతో ఒక పండగలాగా జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారి శంకర్ మూల శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి మాదాసు అర్జున్ పాండవుల భద్రయ్య దైవాల భద్రయ్య బూర రాజగోపాల్ ఉయ్యాల బిక్షపతి రామస్వామి గోరంట్ల రాజయ్య మోటపోతుల రాజన్న గౌడ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**సత్తుపల్లి/అక్టోబర్10(జర్నలిస్ట్ వార్త):** బీజేపీ సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సర్కార్ బీసీ ల రిజర్వేషన్లు పై, 6 గ్యారెంటీ లు అమలు చేయకుండా తన డైవర్షన్ రాజకీయాల గురించి ప్రజల వద్దకు తీసుకెళ్లే విషయం పై సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు బీసీల ఆత్మగౌరవంతో ఆటలాడుకుందని, బీసీలను వంచిందని, బీసీలను చులకన చేసిందని విమర్శించారు .బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే ముందుగా ఆయన మంత్రిమండలిలో 42% బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలని, అంతేగాక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం లో నియామకం అవుతున్న నామినేట్ పదవులలో బీసీలకు 42% ఇవ్వాలని, ఉద్యోగ విద్యా రంగాలలో కూడా 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ దృష్టిలో ప పెట్టుకొని ఈ నలభై రెండు శాతం డ్రామా రేవంత్ రెడ్డి సర్కారు ఆడిందని, ఎంతో విలువైన ప్రభుత్వ అధికారుల సమయాన్ని, కోర్టుల సమయాన్ని వృధా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు .రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరిన దగ్గర నుంచి, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక ప్రజల యొక్క దృష్టిని వేరే విషయాల మీద మరల్చటం కోసం నానా రకాల డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని విమర్శించారు. స్థానిక సంస్థల్లో ఓడిపోతామనే భయం రేవంత్ రెడ్డి సర్కార్ ను వెంటాడుతుందన్నారు. ఆ భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికల ను ఆలస్యం చేయాలని చూస్తుందన్నారు. కాని దీనివల్ల గ్రామాలు రావలసిన నిధులు అన్ని వృధా అయిపోతున్నాయని, గ్రామ పంచాయతీలు కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని దుస్థితికి చేరుకున్నాయని, అంతేగాక గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులకు ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వకుండా ఆలస్యం చేసిందని, ప్రస్తుతం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిల్లులు ఇవ్వకుండా మొండి చేయి చూపిందన్నారు .కాబట్టి సత్వరమే ఎన్నికలు నిర్వహించటానికి కావలసిన విధానాన్ని పొందుపరిచి స్థానిక సంస్థలు ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన మిశ్రా, జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు %ం౧%.రహమతుల్లా, సీనియర్ నాయకులు వసంతరావు, మెరుగు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.

**ఇందిరమ్మ ఇసుక కూపన్లతో ఇసుక మాఫియా అక్రమాలు.**

**ఒక ఊరు పేరుతో ఇందిరమ్మ ఇళ్ల ఇసుక కూపన్,వేరొక ఊరుకు తరలింపు.**



**మధిర/అక్టోబర్ 10 జర్నలిస్టు వార్త :** ఇందిరమ్మ ఇళ్ల ఇసుక కూపన్ ను అడ్డుపెట్టుకొని ఇసుక మాఫియా ఇసుక అక్రమాలకు తెరలేపింది. మండల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెందవలసిన ఇసుక కూపనులను అక్రమంగా వినియోగిస్తూ ధనార్జన చేస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గురువారం నక్కలగరువు ఇసుక రీచ్ నుండి మల్లారంకు ఇందిరమ్మ ఇళ్ల ఇసుక కూపన్ తో పర్మిషన్ తీసుకొని రెండు ఇసుక ట్రాక్టర్లు మాటూరు వైపు వెళుతుండగా విశ్వాసనీయ సమాచారముతో మధిర రూరల్ పోలీసులు అడ్డగించి రెండు ఇసుక ట్రాక్టర్లను మధిర తాసిల్దార్ కార్యాలయంకు తరలించారు. సంబంధిత అధికారులు అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లకు 5వేల రూ. చొప్పున జరిమానా విధించి ఇసుకను తాసిల్దార్ కార్యాలయంలో డంపు చేసి ట్రాక్టర్లను రిలీజ్ చేసినట్లు అధికారులు తెలియజేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గ్రామస్తులు

**-దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని బాధితుని వేడుకోలు**

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 10 ( జర్నలిస్ట్ వార్త ) :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబానికి చెందిన గంగుల అనిల్ రెడ్డి భార్య రజితకు జ్వరం వచ్చి మెదడుకు ఎక్కడంతో వైద్య చికిత్సల కోసం హైదరాబాదులోని నిమ్స్ కు తరలించారు. వారికి 5 నెలల బాబు కూడా ఉన్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన అనిల్ రెడ్డి పెట్రోల్ బంకులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్యకు జ్వరం బ్రెయిన్ కు ఎక్కిందని, రోజుకి ఐదు ఇంజక్షన్లు బ్రెయిన్ కు ఇవ్వాలని, ట్రీట్మెంట్ కు మొత్తం 6 లక్షలు రూపాయలు ఖర్చు వస్తుంది అని తెలిపారు. తన భార్య చికిత్సకు ఆర్థికంగా చేయూత అందించాలని కోరడంతో గ్రామస్తులందరూ గ్రామంలో ఉన్నటువంటి వారు అందరూ నిరుపేద కుటుంబానికి కులం మతం భేదం లేకుండా ఎవరికి ఎవరికి తోచిన విధంగా వారు సహాయం అందిస్తున్నారు. మన గ్రామంనుంచి బయట దేశంలో ఉన్నటువంటి పెద్దలు, యువశక్తి యూత్ వాళ్లు కూడా తమవంతు సహాయం ఎవరికి తోచినంత వారు ఆర్థిక సాయం చేస్తున్నారు. ఇప్పటివరకు 42, 100 రూపాయిలు ఇవ్వడం జరిగిందని,ఇంకాఎవరైనా ఆర్థిక సాయం చేయదలచిన వారి సహకారం అందిస్తే ఇప్పటివరకు వచ్చినడబ్బులు బాధితుడికిఅందజేయడం జరుగుతుందన్నారు.